క్లుప్తంగా

కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న ఇన్‌చార్జ్ ఎస్‌ఓ, పీఈటీ

తుగ్గలి: పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆట్యా–పాట్యా పోటీల్లో తుగ్గలి కేజీబీవీ విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. విద్యార్థినులను కేజీబీవీ ఇన్‌చార్జ్ స్పెషల్ ఆఫీసర్ కవిత, పీఈటీ జయలక్ష్మి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీల్లో కర్నూలు జిల్లా జట్టు మూడో స్థానంలో నిలిచిందన్నారు. ఆ జట్టు తమ విద్యార్థినులు సంకీర్తన, సుజాత, శిల్ప, లక్ష్మి ఉండటం సంతోషకమరన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్

ఎమ్మిగనూరు టౌన్: స్థానిక పెన్షనర్ల కార్యాలయంలో పెన్షనర్ల అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కెఎస్ రఘు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పెన్షనర్ల సంఘ మండల గౌరవాధ్యక్షుడు కరీంసాహెబ్, అధ్యక్షులు ఏపీ వీరన్న, కోశాధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

గుండ్లకొండ విద్యార్థి ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

ఆలూరు: దేవనకొండ మండలం గుండ్లకొండ జెడ్పీ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థి ఎం.తేజేష్ కుమార్ బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రతిభ కనబరిచాడు. విద్యార్థిని మంగళవారం పాఠశాలయ ఉపాధ్యాయ బృందం అభినందించింది. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఉచ్చీరప్ప మాట్లాడుతూ తమ విద్యార్థి తేజేష్‌కుమార్ ఇటీవల ప్రొద్దుటూరులో జరిగిన రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావడం సంతోషకరమన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



మారెళ్లలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ యర్రం సుగునాథమ్మ

తుగ్గలి: సంక్రాంతిని పురస్కరించుకుని మారెళ్లలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలను మంగళవారం సర్పంచ్ యర్రం సుగునాథమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములు సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు రాముడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు మద్దిలేటి, సీపీఐ నాయకుడు నరేంద్ర పాల్గొన్నారు.

భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీడీఓ ఆంటోనీ

హాలహర్వి: మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ ఆంటోనీ హెచ్చరించారు. మంగళవారం హాలహర్వి మండల పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ట్యాబ్‌ల పంపిణీ



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

హొళగుంద: వందవాగిలి కన్నడ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు మంగళవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ముత్తన్న, పేరెంట్స్ కమిటీ చైర్మన్ భీమలింగ, ఎంపీటీసీలు మేలగిరి, లక్ష్మీకాంతరెడ్డి, లక్ష్మన్న, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

అవ్వాతాతల మోముల్లో ఆనందం

పింఛన్ అందుకుంటున్న అవ్వాతాతల మోముల్లో ఆనందం వెల్లివిరిస్తోంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తమ సొంత కొడుకులా గుర్తు పెట్టుకుని మరీ పింఛన్ పెంచాడని, ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటామని చెమర్చిన కళ్లతో పలువురు వృద్ధులు చెబుతున్నారు. ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో ప్రస్తుతం మూడో సారి పింఛన్ పెంచిన విషయం తెలిసిందే. గత నెల వరకు ఇస్తున్న రూ.2,500 పింఛన్‌ను ఈ నెల నుంచి రూ.2,750కి పెంచారు. అలాగే కొన్ని కొత్త పింఛన్లు కూడా మంజూరయ్యాయి. ఫలితంగా లబ్ధిదారులు సంబరాలు చేసుకుంటున్నారు.



ఎమ్మిగనూరులోని 16వ వార్డులో పింఛన్లు పంపిణీ చేస్తున్న వైస్ చైర్మన్ నజీర్‌అహ్మద్

ఎమ్మిగనూరుటౌన్: పింఛన్ల పంపిణీ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని 16వ వార్డు సచివాలయంలో కౌన్సిలర్ వాహిద్‌తో కలిసి మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్‌అహ్మద్ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. తమ ప్రభుత్వంలో అర్హులందరికీ పింఛన్లు అందజేస్తామని నజీర్‌అహ్మద్ తెలిపారు. అలాగే 13వ వార్డులో కోఆపరేటివ్ స్టోర్స్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్ పింఛన్లు పంపిణీ చేశారు.

కర్నూలుకు వెళ్లి పింఛన్ అందజేత



శేఖన్నకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ నవీన్

మద్దికెర: మండల కేంద్రానికి చెందిన శేఖన్న కొన్ని రోజులుగా అనారోగ్యంతో కర్నూలులోని విశ్వభారతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వలంటీర్ నవీన్ మంగళవారం కర్నూలుకు వెళ్లి పింఛన్ అందజేశారు. ఆస్పత్రికి వలంటీర్ వచ్చి పింఛన్ అందజేకయడంతో వృద్ధుడు, అతని కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేసినట్లు వలంటీర్ తెలిపారు.



జి.ఎర్రగుడిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న నాయకులు

తుగ్గలి: ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లు, పెంచిన పింఛన్ సొమ్మును మంగళవారం జి.ఎర్రగుడిలో జెడ్పీటీసీ సభ్యుడు పులికొండ నాయక్, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు రామచంద్రారెడ్డి, మండల కన్వీనర్ జిట్టా నాగేష్, బొందిమడుగులలో సచివాలయ కన్వీనర్ ఈశ్వరరెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నాయకులు దేవేంద్రారెడ్డి, అయ్యన్న, రామునాయక్, బాటతండా రామనాయక్ పాల్గొన్నారు.



దైవందిన్నెలో పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

దైవందిన్నెలో..

ఎమ్మిగనూరు రూరల్: మండల పరిధిలోని దైవందిన్నె గ్రామ సచివాలయంలో వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు జానకీరామిరెడ్డి, సర్వేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో పింఛన్లు, శాశ్విత భూ హక్కు పత్రాలు, విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరాక్షి, నాయకులు రంగన్న, తిప్పన్న, ఈడిగ సర్వన్న పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేస్తున్న నాయకులు

టి.సోమలగూడూరులో..

నందవరం: మండలంలోని టి.సోమలగూడూరులో లబ్ధిదారులకు ఎంపీటీసీ సభ్యురాలు మాధవి, వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకుడు వెంకటేశ్వరరెడ్డి పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాల గోవిందు, నాయకులు ప్రకాష్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రాఘవేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నౌసన్న పాల్గొన్నారు.

చిప్పగిరిలో..



పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

చిప్పగిరి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎంపీపీ జూటూరు హేమలత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ నూతన పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు గోవిందరాజులు నీలకంఠ, మారయ్య, శ్రీధర్, రాజన్న పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం



విద్యార్థులకు రక్తపరీక్షల ఫలితాలందిస్తున్న ట్రస్టు ప్రతినిధులు

కృష్ణగిరి: స్థానిక శ్రీలక్ష్మీ విద్యానికేతన్‌లో మంగళవారం నాగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. పలువురు విద్యార్థులకు రక్తపరీక్షలు చేసి బ్లడ్ గ్రూప్ తదితర ఫలితాల పత్రాలను ట్రస్టు ప్రతినిధులు అందించారు. గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. ట్రస్ట్ ఏపీ మహిళా చైర్మన్, ప్రతినిధులు లక్ష్మి, శ్రీలక్ష్మి, గంగాధర్, మాబున్‌బీ, అభిశ్రీ, తిరుమలేశ్‌లను ప్రిన్సిపాల్ వినయ్, లక్ష్మి దంపతులు సన్మానించారు.

పప్పుశనగ పంట పరిశీలన



ఆస్పరి సమీపంలో పప్పుశనగ పంటను పరిశీలిస్తున్న ఆలూరు ఏడీఏ సునీత

హొళగుంద: మండల కేంద్రం ఆస్పరి సమీపంలో పప్పుశనగ పంటలను మంగళవారం ఆలూరు ఏడీఏ సునీత, ఆస్పరి ఏఓ మునెమ్మ పరిశీలించారు. వాతావరణం, అధిక వర్షాలకు బూజు తెగులు సోకిందని, కార్బొండేజ్ మందును పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం ఆస్పరిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువులు, పురుగు మందులను ఎమ్మార్పీకే విక్రయించాలని, రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని ఏడీఏ హెచ్చరించారు.

నిత్యాన్నదానం ప్రారంభం



భోజనం వడ్డిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

వెల్దుర్తి: స్థానిక జర్నలిస్ట్ కాలనీలో వెలసిన శ్రీలక్ష్మీ వేంకటేశ్వర సాయినాథ అయ్యప్ప కేదారేశ్వర స్వామి ఆలయ సమూహంలో నిత్యాన్నదా కార్యక్రమాన్ని మంగళవారం ఆలయ కమిటీ ప్రతినిధులు సుదర్శన్‌రెడ్డి, శ్రీధర్‌శర్మ, గోపినాథ్, చిరంజీవి, మధు ప్రారంభించారు. మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు అన్నదానం ఉంటుందని కమిటీ ప్రతినిధులు తెలిపారు. భక్తులెవరైనా అన్నప్రసాద వితరణలో పాల్గొనవచ్చని, విరాళాల రూపంలో సహకరించాలని వారు కోరారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

నందవరం: నాడు– నేడు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎంపీడీఓ కృష్ణమూర్తి సూచించారు. గంగవరం, పెద్దకొత్తిలి గ్రామాల్లోని ఎంపీపీ, ఎంపీయూపీ స్కూళ్లలో జరుగుతున్న నాడు– నేడు పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. గ్రామాల్లో డ్రైయినేజీలను పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని హెచ్‌ఎంలకు సూచించారు. ఆయన వెంట పెద్దకొత్తిలి సర్పంచ్ బైటిగేరి శివన్న, పీఆర్ ఏఈ జయన్న ఉన్నారు.

శరవేగంగా భూ రీసర్వే పనులు

మద్దికెర: మండలంలో భూ రీసర్వే పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. మంగళవారం పెరవలి గ్రామ పరిధిలోని పొలాల్లో సర్వే పనులు పరిశీలించారు. భూరీసర్వే పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. ఆయన వెంట వీఆర్వో మల్లికార్జున ఉన్నారు.

నేడు కృష్ణగిరికి ఎమ్మెల్యే రాక

కృష్ణగిరి: కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందించేందుకు బుధవారం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మండల కేంద్రానికి రానున్నట్లు ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ స్థానిక ఎంపీపీ స్కూల్‌లో జరగనున్న కార్యక్రమానికి పార్టీ శ్రేణులు హాజరుకావాలన్నారు.

శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా ఉంచండి

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం



మంత్రి జయరాంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీలు వినోద్‌కుమార్, శ్రీరాములు

ఆలూరు: శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం పోలీసు అధికారులకు సూచించారు. ఆదోని, పత్తికొండ డీఎస్పీలు వినోద్‌కుమార్, శ్రీరాములు, సీఐలు, ఎస్‌ఐలు, పోలీసులు మంగళవారం మంత్రిని ఆయన నివాసంలోనే కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వారికి పలు సూచనలు చేశారు.

మాలధారులు మంచి ప్రవర్తనతో మెలగాలి



మాలధారులతో కలిసి పూజల్లో పాల్గొన్న మంత్రి గుమ్మనూరు జయరాం కుటుంబసభ్యులు

ఆలూరు: మాలధారులు నియమ నిబంధనలు పాటిస్తూ మంచి ప్రవర్తనతో మెలగాలని మంత్రి గుమ్మనూరు జయరాం సూచించారు. స్థానిక మంత్రి నివాసంలో మంగళవారం అయ్యప్పస్వామి మాలధారులు పడిపూజను నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ మనస్సులోని చెడును తొలగించుకోవాలన్నారు. మాల తీసిన తర్వాత కూడా మంచి ప్రవర్తనతో మెలగాలన్నారు. పూజా కార్యక్రమంలో మంత్రి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలి

హొళగుంద: గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యులు దృష్టి సారించాలని సర్పంచ్ కురువ చాముండేశ్వరి సూచించారు. మంగళవారం ఎల్లార్తి సచివాలయంలో వార్డు మెంబర్లతో కలిసి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తాగునీరు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు తదితర సమస్యలను తెలుసుకుని పరిష్కరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సేవా యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించండి

హాలహర్వి: ఏపీ పోలీస్ సేవా యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్‌ఐ విజయ్ కుమార్ సచివాయల మహిళా పోలీసులకు సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్టేషన్‌లో పోలీస్ యాప్‌పై అవగాహన కల్పించారు. సమావేశంలో ఏఎస్‌ఐ ఇంద్రుడు, హెడ్ కానిస్టేబుల్ గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

కనకవీడులో అగ్నిప్రమాదం

నందవరం: మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో మంగళవారం విద్యుదాఘాతంతో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన వడ్డె రంగస్వామి ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి ఉదయం పొలం పనులకు వెళ్లారు. మధ్యాహ్నం ఇంట్లో నుంచి పొగలు రావడం గమనించిన స్థానికులు రంగస్వామికి సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకుని తాళం పగులగొట్టి మంటలను అదుపు చేశారు. అప్పటికే 7 బస్తాల బియ్యం, రూ.70 వేలు నగదు, అర తులం బంగారం, దుస్తులు కాలిపోయాయని బాధితుడు తెలిపారు.

5న వాహనాల వేలం

కోసిగి: సెబ్ సర్కిల్‌లోని కోసిగి, పెద్దకడబూరు మండలాల పరిధిలో అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడిన వాహనాలకు ఈ నెల 5వ తేదీన కోసిగి సెబ్ కార్యాలయం ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు సెబ్ సీఐ సుజన్‌బాబు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గతేడాది నుంచి అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడిన వాహనాలను వేలం వేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు రూ.3 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని 5వ తేదీ ఉదయం 10 గంటల్లోపు సెబ్ కార్యాలయానికి చేరుకోవాలని సూచించారు.

వ్యక్తిపై దున్నపోతు దాడి

హొళగుంద: మండల కేంద్రానికి చెందిన పశువుల యజమాని వీరేశ్‌పై మంగళవారం దున్నపోతు దాడి చేయడంతో గాయాలపాలయ్యాడు. సాయంత్రం సినిమా రోడ్డులో గేదెతో దున్నపోతు వద్దకు వెళ్లగా అది ఉన్నట్టుండి వీరేశ్‌పై దాడి చేసింది. క్షతగాత్రుడిని స్థానికులు ఆర్‌ఎంపీ వద్దకు తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

హొళగుంద: కల్తీ విత్తనాలు, భారీ వర్షాలకు పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5న కర్నూలులో చేపట్టనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం హొళగుందలో రైతు సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్తీ విత్తనాలు విక్రయించిన కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, రూ.80 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సావిత్రీబాయికి ఘన నివాళి

భర్త నుంచి విద్య నేర్చుకుని, తనకు వచ్చిన విద్యను మరికొందరి మహిళలకు నేర్పిన సావిత్రీబాయి పూలే నేటి మహిళలకు ఆదర్శమని పలువురు వ్యాఖ్యానించారు. సావిత్రీబాయి జయంతిని పురస్కరించుకుని ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో మంగళవారం ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. స్త్రీవిద్యకు ఆమె చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు.



పట్టణంలోని బాలికల హైస్కూల్‌లో సావిత్రీబాయి పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న హెచ్‌ఎం దేవకృపమ్మ



నందవరంలో సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటిస్తున్న ఉపాధ్యాయినులు

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో మంగళవారం సావిత్రీబాయ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయిపూలే విగ్రహానికి హెచ్‌ఎం గౌసియాబేగం ఉపాధ్యాయినులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రీబాయి పూలే అందించిన సేవలను కొనియాడారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు. సోమప్ప సర్కిల్ వద్ద సావిత్రీబాయిపూలే చిత్రపటానికి ఐక్య వేదిక నాయకురాలు భారతమ్మ, మల్లెల ఆల్‌ఫ్రెడ్‌రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సమాఖ్య జిల్లా అధ్యక్షులు శేఖర్, నాయకులు ఇస్మాయిల్, గణేష్ పాల్గొన్నారు.

కడివెళ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో..

ఎమ్మిగనూరు రూరల్: మండల పరిధిలోని కడివెళ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సావిత్రిబాయిపూలే చిత్ర పటానికి హెచ్‌ఎం దేవకృపమ్మ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయినులను సన్మానించారు.

నందవరంలో..

నందవరం: భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి జయంతిని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ శైలజ ఆధ్వర్యంలో, నందవరం, నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంలు అరుణ, శివరాం, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప నేతృత్వంలో నిర్వహించారు. విద్యాభివృద్ధికి సావిత్రీబాయి చేసిన కృషి ప్రశంసనీయమన్నారు.

– గోనెగండ్ల: భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సాంఘిక సంఘం సంస్కర్త సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను గోనెగండ్లలో కేవీపీఎస్, యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగలక్ష్మి, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కరుణాకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్ రెడ్డి, మురళి నాయుడు మాట్లాడుతూ మహిళల విద్యావ్యాప్తికి సావిత్రీబాయి ఎనలేని కృషి చేశారన్నారు.

– పత్తికొండ రూరల్: సావిత్రీబాయిపూలే జయంతిని మంగళవారం స్థానిక రీడింగ్ రూం ఆవరణంలో బీసీ సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షుడు నాగేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే జివరాళ్లమలతండాలో పనిచేస్తున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కల్యాణిని టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సత్కరించారు.

– వెల్దుర్తి: సావిత్రీబాయి పూలే జయంతిని మండలంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి నివాళులర్పించారు. సూదేపల్లె జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం వరలక్ష్మి, మహిళా ఉపాధ్యాయులు కరుణ హెప్సిబా, నాగమణిని తోటి ఉపాధ్యాయులు సన్మానించారు. స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి కవితాబాయి ఆధ్వర్యంలో ప్రముఖులు హరిసింహనాయుడు, తదితరులు సావిత్రీబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– హొళగుంద: సావిత్రీబాయి పూలే జయంతిని సీజనల్ హాస్టల్‌లో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి ఉషోదయ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు చిన్నహ్యాట నాగరాజు, కార్యకర్తలు సోహన్, దుర్గయ్య, నాగరాజు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

–కృష్ణగిరి: తొగర్చేడు ఎంపీయూపీ పాఠశాలలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు కెంగార మో హన్ తదితరులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు.